క్లుప్తంగా

రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తున్నారు


వైట్ల కిషోర్‌కుమార్

పెనుగొండ: ప్రజా క్షేమం చూడమని అధికారమిస్తే కూటమి నాయకులు పట్టపగలు ప్రజా స్వామ్యాన్ని పాతరేసి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్ కుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో మానవ త్వాన్ని మంటగలిపి మారణ హోమం సృష్టిస్తు న్నారని మండిపడ్డారు. ఈ విధానంఇలాగే కొన సాగితే మీకు ఓట్లేసిన ప్రజలే మీపై తిరగబడి తరిమి కొడతారని హెచ్చరించారు.

రాష్ట్రంలో అరాచక పాలన


కర్రి గౌరీ సుభాషిణి

పెనుమంట్ర: బూటకపు హామీలతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అరాచక పాలనతో ప్రశ్నించిన ప్రజలను అంతమొం దించే స్థితికి ప్రభుత్వం దిగజారిపోయిందని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారం ఇస్తే అరాచక పాలనతో రాష్ట్రంలో 30 రోజు లలో 31 హత్యలు, 300 హత్యా ప్రయత్నాలు, 20మందిపై లైంగిక దాడులు జరిగినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం కూటమి ప్రభుత్వ అరా చకాలకు నిదర్శనమని మండిపడ్డారు.

ఆగర్రులో ఉచిత పశువైద్య శిబిరం


ఆగర్రులో పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా ఆగర్రులో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పం చ్ సాకా గంగారత్నం ప్రారంభించారు. 64 పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు నిర్వహిం చారు. అలాగే 28 పశువులు, 24 మేకలకు వైద్య సేవలు అందించారు. 148 గేదెలు, ఆవులకు దొమ్మ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేశారు. పశు సంవర్థక శాఖ ఉపసంచాలకుడు షేక్ జవహర్ హుస్సేన్, పశువైద్యులు యేసురత్నం, జి.మల్లే శ్వరరావు, పి.వరప్రసాద్ పాల్గొన్నారు.

రామన్నపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్

మొగల్తూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మొగల్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దినేష్ కోరారు. రామన్నపాలెం 2వ సచివాలయ పరిధిలోని ఆకనవారితోటలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ నిర్వహించి సుమారు 142 మందిని పరీక్షించారు.

జగన్ వెంటే ముస్లింలు


షేక్ చాన్‌బాషా

పాలకొల్లు అర్బన్: ముస్లిం రిజర్వేషన్లను వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమర్థించడంతో ముస్లింల మధ్య చి చ్చు పెట్టి ప్రయోజనం పొందాలని కూటమి నేతలు కుట్రలు పన్నుతున్నారని మత సామ రస్య జిల్లా కమిటీ మాజీ సభ్యుడు షేక్ చాన్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో వైఎ స్సార్ సీపీ కార్యకర్త రషీద్‌పై టీడీపీ నాయకుడు షేక్ జిలానీ కత్తితో దాడి చేసి హత్య చేయడం దారుణమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు పెరిగిపో యాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన

నరసాపురం రూరల్: అధిక వర్షాల వల్ల గోదా వరికి వరద రానున్న దృష్ట్యా పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు వచ్చే ప్రాంతా లైన అరుందతీపేట, పొన్నపల్లి, ప్రాంతాలతో పాటు మండలంలోని పాత నవరసపురం, కొత్త నవరసపురం, పాతనవరసపురం ప్రాం తాలను, బియ్యపుతిప్ప స్లూయిజ్‌లను హెడ్ వర్క్స్ ఏఈతో కలిసి తహసీల్దార్ ప్రసాద్ శుక్ర వారం పరిశీలించారు. అధిక వర్షాల కారణంగా మండలంలోని తూర్పుతాళ్లు, చామకూరిపాలెం, లక్ష్మణేశ్వరం గ్రామాల్లో మూడు ఇళ్లు దెబ్బతి న్నాయని, 123.70 హెక్టార్‌లలో వరి నారుమడులు నీట మునిగాయని అధికారులు వివరించారు.

పౌష్టికాహారం అందజేత

పాలకొల్లు అర్బన్: మండలంలోని దగ్గులూ రులో బాలింతలకు, గర్భిణులకు శుక్రవారం బాల సంజీవని పథకంలో పౌష్టికాహారాన్ని మండల పరిషత్ ప్రతిపక్ష నేత శాగ సత్యనారా యణ చేతుల మీదుగా శుక్రజుఅందజేశారు. ఉపసర్పంచ్ విశ్వనాథం పేరయ్య, గ్రామ పెద్ద కలిదిండి రామచంద్రరాజు పాల్గొన్నారు.

నేడు పశు వైద్య శిబిరం

యలమంచిలి: మండలంలోని శిరగాలపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మం డల పశు వైద్యాధికారి డాక్టర్ పోరెడ్డి చంద్రశే ఖరరెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సార్వా సాగు మరింత ఆలస్యం

- నీట మునిగిన వరి నారుమడులు
- వెదజల్లే పద్ధతి మేలంటున్న వ్యవసాయాధికారులు

మొగల్తూరు: మండలంలో సార్వా సాగు మం దకొడిగా సాగుతుంది. గతంలో జూలై నెలాఖరుకు నాట్లు వేయడం పూర్తయ్యేది. కానీ ఈ ఏడాది కనీసం పూర్తిస్థాయిలో నారుమడులు కూడా వేయలేదు. కాలువలు వదిలినా నీరు అందకపోవడం, వరు ణుడు కరుణించకపోవడం తదితర కారణాలతో సార్వా సాగు ఆలస్యమైంది. వరినాట్లు ఊపందు కున్న సమయానికి అధిక వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో నాట్లు వేయడం కన్నా వెదజల్లే పద్ధతి పాటించాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

గుర్రపు డెక్కతో నిండిపోయిన కాలువలు

ప్రధాన కాలువలు గుర్రపు డెక్కతో నిండిపో యాయి. దీంతో కొద్ది రోజుల క్రితమే కాలువలు వదిలినా శివారు ప్రాంతాలకు నీరందకపోవడంతో రైతులు సాగు పనులు చేపట్టలేదు. తీరా సాగు పనులు మొదలు పెట్టే నాటికి అధిక వర్షాలు కురవ డంతో నారుమడులు నీట మునిగి సార్వా సాగు పనులకు ఆటంకం ఏర్పడుతుంది. జిన్నూరు కాలువ శివారు గ్రామాలైన శేరేపాలెం, కొత్తపాలెం, రాజుకోడు, నవుడూరు గరువుకు ఆలస్యంగా నీరం దడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొగ ల్తూరులోని 45, 46 డీబీ చానల్ ఆయకట్టుకు ఆల స్యంగా నీరందడంతో రైతులు సాగు చేయాలా? మానాలా? అనే ఆలోచనలో పడ్డారు. మొగల్తూరు ప్రధాన కాలువ గుర్రపు డెక్క, చెత్త, చెదారాలతో నిండిపోయింది. దీంతో నీరు నల్లని రంగులో ఉం డడంతో రైతులు ఆ నీటిని ఉపయోగించేందుకు సుముఖంగా లేరు. మరో వైపు ఎగువ ప్రాంతాల రైతులు తమ భూములను చేపల చెరువులుగా మార్చేయడంతో కాలువలో ఉన్న నీరంతా వారి


నాట్లు వేస్తున్న కూలీలు


మొగల్తూరు ప్రధాన కాలువలో పేరుకుపోయిన చెత్త, గుర్రపు డెక్క (ఫైల్)

అవసరాలకు వినియోగించుకుని మిగిలిన నీటిని లేదా చెరువులో నీటిని దిగువ ప్రాంతానికి వదులు తున్నారు. చేపల చెరువుల నుంచి వదిలిన నీరు కాలువ నీటితో కలవడంతో వ్యవసాయ పనులకు పనికి రావడం లేదు. దీంతో పూర్తి స్థాయిలో నీరం దకపోవడంతో రైతులు వ్యవసాయ పనులు చేప ట్టేందుకు ఆసక్తి చూపడం లేదు.

980 ఎకరాల్లో సార్వా సాగు

మండలంలో గతంలో సుమారు 5 వేల నుంచి 3 వేల ఎకరాల్లో సాగు ఉండగా ప్రస్తుతానికి వెయ్యి ఎకరాలకు తగ్గిపోయింది. పలు గ్రామాల్లో వ్యవసాయ భూములు ఆక్వా చెరువులుగా మార డంతో సాగు తగ్గిపోయిందని అంచనా. వ్యవసా యంపై మక్కువతో ఉన్న రైతులు సాగు ఆలస్య మైనా పనులు చేపట్టేందుకు ముందుకు వస్తు న్నారు. మొగల్తూరు పంచాయతీ కొత్తకాయల తిప్ప, పడమటిపాలెం, నక్కావారిపాలెం, ఇంజేటి వారిపాలెంలో ఆకుమడులు సిద్ధం చేసుకున్నారు. అయితే గత కొద్ది రోజులుగా కురుస్తున్న కొద్దిపాటి వర్షాలకే ఆకుమడుల్లో నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

వెదజల్లే పద్ధతి పాటించండి : మొగల్తూరు మం డలంలో కేవలం 980 ఎకరాల్లో మాత్రమే సార్వా సాగు చేపట్టారని వ్యవసాయాధికారులు అంచానా వేస్తున్నారు. నాట్లు వేసుకోవడం ఆలస్యం కావడం తో వెదజల్లే పద్ధతి మేలని అధికారులు సూచిస్తు న్నారు. నారుమడుల్లో నీరు నిలిచిపోయినా కార్బో డిజమ్ 2 గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని, మడుల్లో నీరు లేకుండా ఎప్ప టికప్పుడు బయటకు తోడాలని సూచిస్తున్నారు. మండలంలోని 980 ఎకరాలకు గాను 10 ఎకరాల్లో మాత్రమే వెదజల్లే పద్ధతిని పాటించారని వ్యవసా యాధికారులు పేర్కొంటున్నారు.

150 రోజుల్లో చేతికొచ్చే విత్తనాలు మేలు



సార్వా సాగు ఆలస్యం కావడంతో 150 రోజుల్లో చేతికొచ్చే విత్తనాలను వినియోగించా లి. ఎంటీయూ 1060, 1064, 1318, పీఎల్‌ఏ 1100 రకం విత్తనాలు అనుకూలంగా ఉం టాయి. రైతులకు సలహాలు, సూచనలు అం దించేందుకు సిద్ధంగా ఉన్నాం.

– అబ్దుల్ రహీమ్, మండల వ్యవసాయాధికారి

అడవిపర్రలో నీరు లాగడం లేదు



దర్బరేవు డ్రెయిన్ పొడవునా నీరు పొలాల్లోకి చేరి రోజుల తర బడి నిలిచిపోతుంది. దీంతో వ్యవసాయ పనులు చేసుకునేం దుకు వీలు పడడం లేదు. ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండడం తో రైతులు రెండు పంటలు నష్టపోతున్నాం. అధికారులు గతం లో సూచించినట్లుగా దర్బరేవు డ్రెయిన్‌పై రెండు చోట్ల రెగ్యులే టర్లు నిర్మించి పొలాలు ముంపునకు గురి కాకుండా ఆదుకోవాలి.

– అడ్డాల సాంబమూర్తి, రైతు, లక్కువారితోట, రామన్నపాలెం

నిజాలు తెలియకుండా ప్రసాదరాజుపై నిందలు తగదు

వైఎస్సార్ సీపీ సీనియర్ నేతలు

నరసాపురం: నరసాపురం ఎంపీడీఓ వెంకటరమణ అదృశ్యం వ్యవహారంలో నిజాలు తెలియకుండా అధి కార పార్టీ నేతలు రాజకీయ దురుద్దేశంతో ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజుపై నిందలు వేస్తుందని వైఎస్సార్ సీపీ సీనియర్ నేతలు పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు, సీని యర్ న్యాయవాది కామన బుజ్జి మాట్లాడుతూ రెం డు సార్లు ఎమ్మెల్యేగా, కొంతకాలం అధికార పార్టీలో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పని చేసిన ముదునూరి అధికారులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చి పని చేయించారని చెప్పారు. ఈ విషయంలో స్థానికంగా పని చేసిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అందరికీ తెలుసని చెప్పారు. కాంట్రాక్టర్ రెడ్డప్ప దవేజీ కూడా నిజాయితీపరుడని, తాను బాకీ చెల్లిస్తానని గడువు కోరాడని వివరించారు. అయితే కాంట్రాక్టర్ రూ.50 లక్షలు విలువ చేసే పంటు, పాట సమయంలో


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

అతని దరావత్తు, సాల్వెన్సీ ప్రభుత్వం వద్దే ఉంటా యన్నారు. కాంట్రాక్టర్ బాకీ పెట్టడం వల్ల ఎంపీడీ ఓకు వచ్చిన ఇబ్బంది లేదన్నారు. కావాలనే ఈ వ్యవ హారంలో ముదునూరి ప్రసాదరాజును ఇరికించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాజకీ యాలు తగదని సూచించారు. మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు, సీనియర్ నేత వైకేఎస్ మాట్లాడుతూ నాలుగురోజులవుతున్నా ఎంపీడీఓ ఆచూకీ కనిపె ట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎంపీడీఓ అదృశ్యం వెనుక ఇతర కోణాలు ఉండొచ్చని ఆ దిశగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. అధి కార టీడీపీ, జనసేన పార్టీల్లో ఉన్న ముదునూరి వ్యతిరేకులు ఈ వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించి, ముదునూరిపై బురదజల్లుతున్నట్టుగా అర్థమవు తుందని అన్నారు. మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ బులిమస్తాన్ మాట్లాడుతూ కేసు సమగ్ర దర్యాప్తు చేసి నిజానిజాలు వెలికితీయాలన్నారు. ఎంపీపీ మైలాబత్తుల సోనీ, జెడ్పీటీసీ సభ్యుడు గుబ్బల రాధాకృష్ణ మాట్లాడుతూ ధవేజీ రేవు పాట విషయం లో మార్చి 31 నాటికి గడువు ముగిసే వరకూ పూర్తి సొమ్ములు చెల్లించారని చెప్పారు. జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయంతో మళ్లీ పాట పెట్టే వరకూ ఆయ నకు రోజువారీ చెల్లింపు ప్రాతిపదికన బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ లోపు ఎలక్షన్‌కోడ్ అమ ల్లోకి వచ్చిందని, ప్రభుత్వం మారిందని ఈ పరిస్థి తుల్లో ఏ అధికారాలు లేని ముదునూరి ఎంపీడీఓపై ఎలా ఒత్తిడి చేస్తారు? అని ప్రశ్నించారు. అదృశ్యమైన ఎంపీడీఓ క్షేమంగా తిరిగి రావాలని నేతలందరూ కోరారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్రపాలకమం డలి సభ్యుడు పీడీ రాజు, రాష్ట్ర కార్యదర్శి బర్రి శంక రం, తిరుమాని నాగరాజు, గొట్టుముక్కల సూర్య నారాయణరాజు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు బూసరపు జయ, దొంగ మురళి, కడలి రాంబాబు, తెన్నేటి గిరి తదితరులు పాల్గొన్నారు.

వాన తెచ్చిన యాతన


మొగల్తూరు ఉన్నత పాఠశాల ఆవరణలో వర్షపు నీరు


వేములదీవిలో లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ల మధ్య చేరిన వర్షపు నీరు

నరసాపురం/మొగల్తూరు/నరసాపురం రూరల్: బంగాళాఖా తంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా పట్టణంలో భారీ వర్షం పడింది. గురువారం ఉదయం ప్రారంభమైన వర్షం శుక్రవారం కూడా పడుతూనే ఉంది. స్టీమర్‌రోడ్డు, బస్టాండ్ ఏరియా, చేపల మార్కెట్, గడ్డిబజార్ రోడ్డు, ప్రకాశం రోడ్డు ప్రాంతాలు జలమయమయ్యాయి. మొగల్తూరు మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. బంగా ళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరుకు సుమారు 74.2 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదైంది. మొగల్తూరులోని పెన్మత్స రంగరాజు ఉన్నత పాఠశాలలోని ఆవరణ, ఆటస్థలం లోను వర్షపు నీరు నిలిచిపోవడంతో పాఠశాలలోకి వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. అలాగే నరసాపురం మండ లంలోని చాలా ప్రాంతాల్లో వరి చేలు ముంపునకు గుర య్యాయి. చినమామిడిపల్లి, సరిపల్లి, లిఖితపూడి, చామకూరి పాలెం, పరసావారిమెరక తదితర ప్రాంతాల్లో నారుమడులు ముంపు బారిన పడడంతో తిరిగి మరోసారి నారుమళ్లు పోసు కున్నవారంతా శుక్రవారం అల్పపీడనం కారణంగా కురు స్తున్న వర్షాలతో ఆందోళన చెందుతున్నారు.


పెనుమంట్ర వద్ద పొంగి ప్రవహిస్తున్న గోస్తనీ డ్రెయిన్

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలో గోస్తనీ, గొంతేరు డ్రెయిన్‌లు పొంగి ప్రవహిస్తుండటంతో పల్లపు ప్రాంతాలు జలమయమై వరినాట్లు నీట మునిగాయి. మండలంలో సుమారు 12 వేల ఎకరాలలో వరినాట్లు వేయాల్సి ఉండగా 50 శాతం వరినాట్లు పూర్తి అయ్యాయి. గోస్తనీ డ్రెయిన్ ముంపు కారణంగా ఎస్.ఇల్లింద లపర్రు నుంచి మాముడూరు వరకు సుమారు 5 వేల ఎకరాలలో వరినాట్లు నీట మునిగినట్లు రైతులు చెబుతున్నారు. అలాగే వర్షా లకు జుత్తిగ ఉమావాసుకి రవి సోమేశ్వరస్వామి ఆలయ ఆవర ణలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో గోస్తనీ వరద నీరు రావడంతో సుబ్రహ్మణ్యేశ్వరుని విగ్రహం నీట మునిగింది.

నీట మునిగిన వరి చేల పరిశీలన

పెనుగొండ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వరిచేలు చెరువులను తలపి స్తున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ వర్షం పడుతూనే ఉంది. దీంతో మురుగు డ్రయిన్లు అన్నీ వర్షపు నీటితో నిండిపోవడంతో వరిచేలల్లోని నీరు బయటకు వెళ్లే మార్గం లేక చెరువుల్లా తయా రయ్యాయి. శుక్రవారం ఉదయం వీచిన ఈదురుగాలులకు దొంగరావి పాలెం వద్ద జాతీయ రహదారిలో వృక్షం నెలకొరిగింది. దీంతో వాహనాల రాకపోకలకు అంత రాయం ఏర్పడడంతో హైవే పోలీసులు స్వయంగా వృక్షాన్ని తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

ఆచంటలో

ఆచంట మండలంలో 10200 ఎకరాలకుగాను, ఇప్పటి వరకూ 4200 ఎకరాల్లో మాత్రమే నాట్లు పూర్తి చేశారు. వీటిలో సుమారు 350 ఎకరాలు నీట మునిగాయి, వీటితో పాటు 60 ఎకరాల నారుమడి నీటి ముంపులో ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. శుక్రవారం వ్యవసాయశాఖాధికారులు ఆచంట వేమవరం, పెనుమంచిలి, ఆచంట, వల్లూరుల్లో నీట మని గిన వరి చేలను పరిశీలించారు. నాట్లు తిరిగి వేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, అధికారులు ప్రభుత్వానికి సమాచారం అం దించి ఆదుకోవాలంటూ రైతులు విజ్ఞప్తి చేశారు.


పెనుగొండ: ఆచంట వేమవరంలో నీటమునిగిన వరినాట్లను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు


మొగల్తూరు: ఇంజేటివారిపాలెంలో రైతులతో మాట్లాడుతున్న అధికారులు


పోడూరు: పెనుమదంలో నారుమడిని పరిశీలిస్తున్న ఏఓ జి.సత్యనారాయణ

మొగల్తూరులో..

మొగల్తూరు: నారుమడుల్లో చేరిన నీటిని బయటకు తేడేందుకు రైతులు కృషి చేయాల ని,రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ సూచిం చారు. గురువారం ఉదయం నుండి శుక్ర వారం ఉదయం వరుకు సుమారు 74.2 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. దీంతో మొగల్తూరు పంచాయతీ ఇంజేటివారిపాలెం, నక్కావా రిపాలెం, పాలకమ్మచెరువు,రామన్నపాలెం గ్రామంలో మునిగిన ఆకుమడులను మం డల వ్యవసాయాధికారి రహీమ్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. ఇంజేటివారి పాలెంలో నీట మునిగిని మడులను పరిశీలిం చి, ఇంజిన్‌లు వేసి మడుల్లో నిలిచిన నీటిని బయటకు తోడుతున్న రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

పోడూరులో..

పోడూరు: రెండురోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు మండలవ్యాప్తంగా సుమా రుగా 350 ఎకరాల్లో వరినాట్లు నీట మునిగి నట్లు మండల వ్యవసాయాధికారి జి.సత్యనా రాయణ తెలిపారు. పెనుమదం గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించి నారుమడు లను, నాట్లు వేసిన వరిచేలను పరిశీలిం చారు. దాదాపు వెయ్యి ఎకరాలకు సరిపడా నారుమడులు నీటమునిగినట్లు తెలిపారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: అధిక వర్షాలకు ముంపు బారిన పడిన నారుమడులను వ్యవసాయ సహాయ సంచాలకులు అడ్డాల పార్వతి శుక్ర వారం పరిశీలించారు. మండలంలోని సగం చెరువు, ఆగర్రు, ఆగర్తిపాలెం, వెలివెల, లం కలకోడేరు, దగ్గులూరు, శివదేవునిచిక్కాల, బల్లిపాడు గ్రామాల్లో అధిక వర్షాలకు ముంపు బారిన నారుమడులను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవ సాయాధికారి కె రాజశేఖర్, ఏఈఓ కె.ప్రవీణ్, ఎంపీఈఓ టీఎస్ఎస్ భరత్, రైతులు పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే 181కి కాల్ చేయాలి

యలమంచిలి: మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులను అరికట్టడానికి అనేక చట్టాలు ఉన్నాయని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భీమవరం వన్‌స్టాప్ సెంటర్ కేర్ టేకర్ పూజ కోరారు. యలమంచిలి గ్రామంలోని పెదపాలెం కల్యాణ మండపంలో మహిళలు, విద్యార్థినులకు శుక్రవారం ఆమె బేటీ బచావో–బేటీ పఢావో 100 రోజుల అవ గాహన కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు వేధింపులకు గురయినపుడు నేరుగా పోలీసులను ఆశ్రయించలేకపోతే 181 నెంబరుకు కాల్ చేసి సమస్య చెపితే తగిన చర్యలు తీసుకుం టారని చెప్పారు. అదే విధంగా బాలికలు వేధిం పులకు గురైతే 1098 నెంబరుకు కాల్ చేయాలని ఆమె కోరారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా మహిళా పోలీస్ స్నేహ పాల్గొన్నారు.

వేతనం పెంచాలని వినతి

పెనుగొండ: ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారా యణను పెనుమంట్ర అంగన్‌వాడీ ప్రాజెక్టు పరి ధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం కొమ్ము చిక్కాలలోని నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అంగ న్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించేలా ప్రభుత్వంలో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు లీడరు కానూరి తులసి, వైట్ల ఉషారాణి, విజయలక్ష్మీ, పీడీ పరమేశ్వరి పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

నరసాపురం రూరల్: అధిక వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వ పరంగా ఆదు కుంటామని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం ఆయన వ్యవసాయశాఖ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి సరిపల్లి గ్రామంలో అధిక వర్షాలకు నీట మునిగిన సార్వా వరినారు మడులను పరిశీలించారు.

ఉత్సాహంగా వక్తృత్వ పోటీలు

పాలకొల్లు సెంట్రల్: మనం మాట్లాడేటప్పుడు మన ముఖంలో చిరునవ్వు, కలుపుగోలుతనం ఉం డాలని అలాగే చెప్పే విషయం చిన్నదా? పెద్దదా? అని కాకుండా తప్పులు, తడబాటు లేకుండా స్పష్టంగా చెప్పాలని ప్రముఖ రచయిత, నటుడు వాడ్రేవు సుందరరావు అన్నారు. గురువారం రాత్రి స్థానిక సరస్వతి శిశుమందిర్‌లో హరివిల్లు ఆధ్వర్యం లో మంచి ఉపన్యాసం ఎలా ఇవ్వాలి అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ్రేవు సుందరరావును ఘనంగా సత్కరించారు. కొట్టి భాస్కరరావు, వంగా నరసిం హరావు, యర్రంశెట్టి వెంకటరత్నం, బోడా సత్యకన కరాజు, తటవర్తి సుధాకర్ పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

పాలకొల్లు అర్బన్: బాల్య వివాహాలు అత్యంత ప్రమాదకరమని, అటువంటి వివాహాలను ప్రోత్స హించిన వారు నేరస్తులవుతారని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎస్.మంగ అన్నారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవ రణలో మిషన్ శక్తి పథకంలో కిశోర బాలికలకు అవ గాహన కల్పించారు. విద్యార్థినులను లైంగిక వేధిం పులకు గురి చేస్తే ధైర్యంగా పోలీసులకు సమా చారం అందించాలని సూచించారు.